క్లుప్తంగా

నేడు కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా

చింతల్: చింతల్ డివిజన్ పరిధిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ 'కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా'యాత్రను కొనసాగించనున్నారు. ఉదయం 7.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ యాత్రలో భాగంగా ఆయన భగత్ సింగ్‌నగర్, దోబీఘాట్, దుర్గానగర్ తదితర బస్తీలలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకోనున్నారు.

దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న మన్నెరాజు

సుభాష్‌నగర్: సుభాష్‌నగర్ డివిజన్ సూరారం చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న సాయి బాబా ఆలయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మన్నెరాజు విరాళం అందజేశారు. ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు తన వంతు సహాయంగా రూ. లక్ష విరాళాన్ని చెక్కురూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

31న 5కే రన్

నిజాంపేట్: వరల్డ్ నో టొబాకో డేను పురస్కరించుకుని ఈ నెల 31న బాచుపల్లిలోని ఎస్ఎల్‌జీ ఆస్పత్రి ఆధ్వర్యంలో 5కే రన్‌ను నిర్వహించనున్నారు. ఉదయం 6గంటలకు ఎస్ఎల్‌జీ ఆస్పత్రి నుంచి 5కే రన్ కొనసాగుతుందన్నారు. రన్‌లో పాల్గొనే ఔత్సాహికులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు ఉచితంగా టీషర్టు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. 'మాకు పొగాకు వద్దు.. తిండి కావాలి'అనే నినాదంతో ఈ రన్ కొనసాగనుందన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, ప్రగతినగర్, నిజాంపేట్ ప్రాంతాల వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

జీర్ణ సమస్యలపై నిర్లక్ష్యం వద్దు

బంజారాహిల్స్: సాధారణ జీర్ణ సమస్యలను నివారించడానికి తల్లిదండ్రులు తమ పిల్లల పేగు ఆరోగ్యానికి ప్రాధాన్యతనివ్వాలని ఒమేగా క్లినిక్స్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కె. పవన్ కుమార్ అన్నారు. ప్రపంచ జీర్ణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సాధారణంగా కనిపించే పేగు సమస్యలు మలబద్ధకం, హైపర్ ఎసిడిటి, డయేరియాతో ప్రభావితం అవుతుందన్నారు. మలబద్ధకం 30 శాతం మంది పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. ఇది పిల్లల్లో కడుపు నొప్పికి కారణం అవుతుందన్నారు. దేశంలోని 22-25 శాతం మంది శిశువులను హైపర్ ఎసిడిటి ప్రభావితం చేస్తుందన్నారు. రోగ నిరోధక, జీవక్రియ, నరాల ప్రవర్తన లక్షణాలతో సహా మానవ ఆరోగ్యంపై పేగుల్లో సూక్ష్మ జీవులు కీలకమైనవన్నారు. అందుకే పిల్లల పేగుల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం ముఖ్యమన్నారు. సమతుల్య ఆహారం తీసుకోవడంతో పాటు రోటా వైరస్, మీజిల్స్ వ్యాక్సిన్లతో సహా పిల్లలకు సరిగ్గా టీకాలు వేయడం ముఖ్యమని ఇది డయేరియాను నివారించడంలో భాగా సహాయ పడుతుందన్నారు. జీర్ణ సంబంధ సమస్యల లక్షణాలను గుర్తిస్తే వెంటనే పిల్లల డాక్టర్లను సంప్రదించాలని సూచించారు.

పాలిటెక్నిక్ కళాశాల వజ్రోత్సవాలకు సహకరిస్తాం

విజయనగర్‌కాలనీ: మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వజ్రోత్సవాలకు సహకారం అందిస్తామని సాంకేతిక విద్యాశాఖ బోర్డు కార్యదర్శి ఆకుటి పుల్లయ్య తెలిపారు. మాసబ్‌ట్యాంక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వజ్రోత్సవాలకు ఉన్నతాధికారులు సహకరించాలని ఇటీవల బాధ్యతలు చేపట్టిన పుల్లయ్యను మాసబ్‌ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సురేష్‌ఆనంద్ కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సురేష్ ఆనంద్ మాట్లాడుతూ.. కళాశాల అభివృద్ధి, వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తాము చేస్తున్న కృషిని తెలిపారు.

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు కృతజ్ఞతలు

కూకట్‌పల్లి: విశ్వ విఖ్యాత నట సార్వభౌమ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు కూకట్‌పల్లిలో ఘనంగా నిర్వహించేందుకు పూర్తి సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఆదివారం ఎన్టీఆర్ అభిమానుల సంఘం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా సంఘం నాయకుడు పాతూరి గోపి మాట్లాడుతూ... కైత్లాపూర్‌లో అట్టహాసంగా జరిగిన ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు సైతం నిర్వాహకులు అడిగిన వెంటనే సభా ప్రాంగణం కోసం పూర్తి సహాయ సహకారాలు అందించనందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. అదే విధంగా ఎన్టీఆర్ అభిమానులు ఎప్పటి నుంచి వసంత్‌నగర్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అనుకుంటూ ఎమ్మెల్యేని అడిగిందే తడవుగా తన పూర్తి సహాయ సహకారం అందించారని అన్నారు.

వీకెండ్ కబ్జాలు!



రాజీవ్ గృహకల్ప 50వ బ్లాక్‌కు సమీపంలో చేపడుతున్న నిర్మాణాలు

శనివారం వచ్చిందంటే చాలు. కబ్జాదారులు రెచ్చిపోతున్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ సర్వే నంబర్ 348.1లో వేంకటేశ్వరస్వామి ఆలయ కొండపై జాంబవంతుడి ఆలయ ఉంది. ఈ ఆలయ సమీపంలో శనివారం నుంచి పట్టపగలే గది నిర్మాణ పనులు ప్రారంభించారు. మరొకటి పోలీస్‌స్టేషన్ సమీపంలో ఇటీవలే రాత్రికి రాత్రి ఓ షెడ్డు నిర్మాణం పూర్తి చేసారు. దీనిపై స్థానికంగా ఉండే వ్యక్తులు అధికారులకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎవరూ పట్టించుకోలేదు. కాగా రాజీవ్ గృహకల్ప 50వ బ్లాక్‌కు ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలంలో శనివారం రాత్రి బేస్మెంట్ నిర్మించారు. ఇలా శని, ఆదివారాలలో వీకెండ్ కబ్జాలు చేస్తూ కబ్జాదారులు మస్తీ చేసుకుంటున్నారు. అధికారులు ఈ కబ్జాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే. – జగద్గిరిగుట్ట



వేంకటేశ్వరస్వామి ఆలయ కొండపై జాంబవంతుడి ఆలయ సమీపంలో ఇలా..

పోలీస్‌స్టేషన్ సమీపంలో నిర్మాణాలు →

కార్పొరేషన్ల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి

ఎమ్మెల్యే వివేకానంద్

నిజాంపేట్: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. ప్రగతియాత్రలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్ 5వ డివిజన్‌లో ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్, కమిషనర్ రామకృష్ణారావులతో కలిసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

◆ మొదటగా రూ.40 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ, రూ.37 లక్షలతో పార్క్ అభివృద్ధి, రూ.27 లక్షలతో మజీద్ పార్క్, రూ.65 లక్షలతో బతుకమ్మ ఘాట్ వద్ద జంక్షన్ వెడల్పు, ఆర్‌సీసీ పైప్‌బాక్స్ డ్రైన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం రూ.1.28 కోట్లతో పూర్తి చేసిన సీసీ రోడ్డు, రూ.65 లక్షలతో భూగర్భ డ్రైనేజీలను ప్రారంభించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధికి చిరునామాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంను తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల అవసరాలు తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

◆ ప్రగతినగర్‌లో వీర్ భగత్ సేవక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను ఆదివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ గోపాల్‌రెడ్డి, చల్లా సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడానికే ఎమ్మెల్యే ప్రగతియాత్ర

బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్



నెహ్రూనగర్ పాదయాత్రలో ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: ప్రజలను మరోసారి మోసం చేయడానికే ఎమ్మెల్యే వివేకానంద్ ప్రగతి యాత్ర పేరిట బస్తీల్లో పర్యటిస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ విమర్శించారు. ×కుత్బుల్లాపూర్ గోస – శ్రీశైలం అన్న భరోసా×కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన సూరారం డివిజన్‌లోని మార్కండేయనగర్, నెహ్రూనగర్‌లలో పాదయాత్ర చేపట్టి స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజ్, సీసీ రోడ్డు, తాగునీరు, పెన్షన్ తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

◆ ఈ సందర్భంగా కూన శ్రీశైలం మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా పట్టం కట్టిన ప్రజలకు వివేకానంద్ చేసిందేమీ లేదన్నారు. ఎమ్మెల్యే అండదండలతో బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నారని అన్నారు. వారికి అధికారులు, పోలీసులు సహకరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కబ్జాలపై ఉక్కుపాదం మోపి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. వాటిని ఇళ్లులేని నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు.

◆ ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, బీజేపీ నాయకుడు కూన శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దుర్యోధన్‌రావు, డివిజన్ ఇన్‌చార్జ్ రాజిరెడ్డి, సీనియర్ నాయకులు చండి శ్రీనివాస్, భావిగడ్డ రవి, పత్తి రఘుపతి, కూన రఘుగౌడ్, సురేష్‌గౌడ్, రాజేష్ మిశ్రా, సుశాంత్ గౌడ్, వారాల మహేష్, కేశవ్ యాదవ్, చిలుక, నాగరాజు, పృథ్వీ, వేణుగౌడ్, సైదులు, వెంకటేష్ గౌడ్, చింటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



బహదూర్‌పల్లి చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కమ్మ సేవా సమితి నాయకులు



ప్రగతినగర్ కమాన్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గవ్యాప్తంగా దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నటసారభౌమ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు ఆయా ప్రాంతాల్లో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎన్టీఆర్ దేశరాజకీయాల్లో తనదైన శైలిలో చక్రం తిప్పారన్నారు. తెలుగు రాష్ట్రాల ఘన కీర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అని, ఆయన నటనతో అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుని చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని వక్తలు కొనియాడారు.

◆ ప్రగతినగర్ చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపన సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే వివేకానంద్ హాజరయ్యారు.

◆ గండిమైసమ్మ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు నివాళులర్పించారు.

◆ బహదూర్‌పల్లి చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి కుత్బుల్లాపూర్ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్‌రావు, జనరల్ సెక్రటరీ బొబ్బా రంగారావు, కోశాధికారి పరుచూరి శివరామ్‌ప్రసాద్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

◆ గాజులరామారంలో ఎన్టీఆర్ విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి నివాళులర్పించారు. అనంతరం పవనపుత్ర ఎంటర్‌ప్రైజెస్ ఎండీ ఏవీ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి రోగులకు మందులు అందజేశారు.



షాపూర్‌నగర్ సాగర్‌హోటల్ ఎదురుగా ఉన్న నాలాలో 600 ఎంఎం పైప్‌లైన్ లీకేజీ దృశ్యం

రంగారెడ్డినగర్: ప్రధాన తాగునీటి పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీ మరమ్మతు పనులు తూతూమంత్రంగా చేపట్టడంతో తాగునీరు వృథాగా పోతోంది. షాపూర్‌నగర్ ప్రధాన రహదారిలోని సాగర్ హోటల్ ఎదురుగా ఉన్న నాలా మీదుగా వెళ్తున్న 600 ఎంఎం గోదావరి జలాల పైపులైన్‌కు గత నెల రోజులుగా లీకేజీ ఏర్పడిన విషయమై ఈ నెల 15న సాక్షిలో 'వృథాగా నీరు.. అయినా పట్టించుకోరు'అనే శీర్షికన కథనం ప్రచురితమైంది.

◆ దీంతో హడావుడిగా పైపులైన్‌కు మరమ్మతులు చేపట్టి జలమండలి అధికారులు తూతూ శాశ్వత ప్రాతిపదికన చేపట్టకుండా పాలథీన్ కవర్ చుట్టి చేతులు దులుపుకున్నారు. దీంతో షరా మామూలు అన్న చందంగా గోదావరి జలాలు మురుగునీలా పాలవుతున్నాయి. జలమండలి జీఎం శ్రీధర్‌రెడ్డి దగ్గరుండి పనులను పర్యవేక్షించినా లీకేజీ పునరావృతం కావడంపై అనుమానాలకు తావిస్తోంది. నాలా గుండా వెళ్తున్న ఈ పైపులైన్ మరమ్మతుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహిస్తున్నారు.

◆ వచ్చే వర్షాకాలంలో నాలా ఉప్పొంగి వరదనీరు ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో లీకేజీ ద్వారా మురుగునీరు ఇళ్లకు సరఫరా అయ్యి ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై జీఎం శ్రీధర్‌రెడ్డిని 'సాక్షి'వివరణ కోరగా పైపులైన్ తుప్పు పట్టడంతో చిల్లులు ఏర్పడ్డాయని, త్వరలోనే కొత్త పైపులైన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాం



ఎమ్మెల్సీ రాజుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శ్రీనల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు

రంగారెడ్డినగర్: ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నామని శాసనమండలి విప్, ఎమ్మెల్యే శంభీపూర్ రాజు అన్నారు. ఆదివారం శంభీపూర్‌లోని కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన అనేక మంది ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ప్రాంతాల్లో సీసీరోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతులు కల్పించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

◆ చింతల్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో ఈనెల 3 నుంచి 6వ తేదీ వరకు శ్రీనల్లపోచమ్మ అమ్మవారి నూతన విగ్రహ మహోత్సవం నేపథ్యంలో ఉత్సవాలకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ, బస్తీ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

నేడు ప్రజావాణి రద్దు

కలెక్టర్ అమయ్ కుమార్

సాక్షి, మేడ్చల్ జిల్లా: రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల సన్నాహక ఏర్పాట్ల నేపథ్యంలో ఈ నెల 29న (సోమవారం) జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు.

సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో దరఖాస్తులకు ఆహ్వానం

కాచిగూడ: సైబర్ సెక్యూరిటీ కోర్సుల్లో ఆన్‌లైన్‌లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఇండియా డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో జూన్ 9లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. వివరాలకు సెల్: 7893141797 లేదా వెబ్‌సైట్: www.nacsindia.orgలో సంప్రదించాలని కోరారు.

వార్డు కార్యాలయాల అధికారుల వివరాలు

ప్రభుత్వం ప్రతిష్టాపకంగా నెలకొల్పనున్న వార్డు కార్యాలయాలకు సిబ్బందిని నియమించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎనిమిది డివిజన్లలోని అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి. – జగద్గిరిగుట్ట

డివిజన్	ప్రాంతం	ఏఎంసీ/ సూపరింటెండెంట్	ఇంజినీరింగ్	సానిటేషన్
గాజులరామారం	మహదేవ్‌పురం కమ్యూనిటీహాల్	శ్రీనివాస్‌రావు 9000701350	కల్యాణ్, ఏఈ 7995077953	జిలానీ పాషా 7702775233
జగద్గిరిగుట్ట	రాజీవ్‌గృహకల్పలోని మోడల్‌మార్కెట్	సునందిని 8008433878	తిరుపతి, ఏఈ 7337557254	గజేంద్రబాబు 9000994023
రంగారెడ్డినగర్	గాంధీనగర్ కమ్యూనిటీహాల్	ఉదయ్‌కుమార్ 9989930223	సురేందర్‌నాయక్ 7995077952	యాదమ్మ 9177416697
చింతల్	మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్	జవహర్‌లాల్ 9000994018	సంపత్ కుమార్ 7995077961	మహమూద్ బేగం ---
సూరారం	నెహ్రూనగర్ కమ్యూనిటీహాల్	హరిబాబు 9000994012	సంపత్ కుమార్ 7995077961	చందర్ 9394819242
సుభాష్ నగర్	గణేష్ గ్రౌండ్	కృష్ణ 8978901241	సురేందర్ నాయక్ 7995077952	మల్లేష్ 9989690297
కుత్బుల్లాపూర్	పద్మానగర్ ఫేస్1లోని కమ్యూనిటీ హాల్	గిరిబాబు 9989930220	మల్లారెడ్డి 7995020431	శేకర్ 9849242623
జీడిమెట్ల	గాయత్రినగర్‌లోని మోడల్ మార్కెట్	మంజులత 9989930670	సూరజ్ దేస్య 7331186855	కృష్ణ 7601058326

కాంగ్రెస్‌లో యువతకు అధిక ప్రాధాన్యం



టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువత

రంగారెడ్డినగర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పవనాలు వీస్తున్నాయని.. అందులో భాగంగానే పలువురు పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌కు చెందిన మైనార్టీ నాయకుడు అక్బర్ ఆదివారం టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కో.కన్వీనర్ సమీర్‌ఖాన్ ఆధ్వర్యంలో వంద మంది అనుచరులతో భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

◆ అనంతరం భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ దుర్మార్గపు పాలనను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కేంద్ర, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడటం ఖాయమన్నారు. పార్టీలో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యకరంలో నాయకులు బత్తుల చిరంజీవి, అరుణ్‌రెడ్డి, అజ్మత్, పవన్, దీపక్, ఫారూక్, ఆసిఫ్, నౌషాద్, శ్రీను, నాగరాజు, ప్రశాంత్, హన్మంత్, మహేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

పూడిక తొలగించడంలో మీనమేషాలు



మాణిక్యనగర్ వద్ద నాలాలో పేరుకుపోయిన వ్యర్థాలు

రంగారెడ్డినగర్: జంట సర్కిళ్ల పరిధిలో ప్రధాన నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాల పూడికను తొలగించడంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. చిన్నాపాటి వర్షానికే ఉప్పొంగి ప్రవహించే నాలాలు భారీ వర్షాల కురిసిన సమయంలో వరద ఉధృతి మరింత తీవ్రంగా ఉంటుంది. ప్రతి సంవత్సరం మే నెలలో సర్కిల్ అధికారులు నాలాల పూడిక తీత పనులు చేపడుతూ వస్తున్నారు. కాని ఈ దఫా జూన్ నెల ప్రారంభమవుతున్నా నాలాల్లో పూడిక పనులు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది.

కిలోమీటర్ల మేర పేరుకుపోయిన వ్యర్థాలు..

◆ రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్, రంగారెడ్డినగర్, గిరినగర్ మీదుగా చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్ మీదుగా గణేష్‌నగర్ వద్ద ప్రధాన నాలాలో మురుగునీళ్లు కలుస్తున్నాయి.

◆ సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామికవాడ, సుభాష్‌నగర్, గంపల బస్తీ, కుత్బుల్లాపూర్ డివిజన్ రిధిలోన మాణిక్యనగర్, పాపయ్యయాదవ్‌నగర్‌ల మీదుగా వయా బాలానగర్ నాలా ద్వారా మురుగునీరు హుస్సేన్‌సాగర్‌లో కలుస్తోంది.

◆ అదే విధంగా ఫాక్స్‌సాగర్ చెరువు నుండి వరద నీరు వెళ్లే నాలా సైతం ఇదే నాలాలో కలుస్తున్నాయి.

పనులు చేపట్టకున్నా కాంట్రాక్టర్లకు లబ్ధి..

◆ ప్రధాన నాలాల్లో పూడికతీత పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్లు వర్షా కాలం సమీపిస్తున్నా నేటికి వ్యర్థాల తొలగింపు చేపట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొందరు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లు ఇచ్చే కమిషన్లకు కక్కుర్తిపడి పనులు చేపట్టకున్నా పరోక్షంగా వారికి సహకరిస్తూ చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినట్లు లెక్కలు చూపుతున్నా వాస్తవ పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి.

నాలాల్లో మేటలు వేసిన వ్యర్థాలు..

◆ షాపూర్‌నగర్, మాణిక్యనగర్, గణేష్‌నగర్, సుభాష్‌నగర్ ప్రాంతాల్లో నాలాలో పూడిక తొలగించకపోవడంతో వ్యర్థాలు మేటలు వేశాయి. దీంతో భారీ వర్షాలు కురిస్తే నాలా ఉప్పొంగి సమీంపలోని లొతట్టు ప్రాంతాలు జలయమం అయ్యే ప్రమాదం పొంచి ఉంది. 2021 సెప్టెంబరు నెలలో భారీ వర్షాలు కురవగా మాణిక్యనగర్‌లో నాలా ఉప్పొంగి ప్రవహించింది. ఈ సమయంలో నాలా దాటుతున్న మోహన్‌రెడ్డి (54) అనే వ్యక్తి వరద ఉధృతికి నాలాలో కొట్టుకుపోయాడు. ప్రతియేటా భారీ వర్షాలు కురవడం లొతట్టు ప్రాంతాలు జలమయం కావడం, ఇళ్లల్లోకి వరదనీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడటం పరిపాటిగా మారింది.

నత్తనడకన కల్వర్ట్ పనులు..

◆ కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్‌లోని నాలాపై కల్వర్ట్ నిర్మాణ నత్తనడకన కొనసాగుతున్నాయి. నెల రోజుల్లో పూర్తి చేయాల్సిన పనులు వర్షా కాలం సమీపిస్తున్నా శ్లాబ్‌వరకే పూర్తయ్యాయి. దీంతో చింతల్ ప్రధాన రోడ్డు గుండా పద్మానగర్ రింగ్‌రోడ్డుకు రాకపోకలు సాగించే వాహనదారులను ఇతర మార్గాల గుండా దారి మళ్లిస్తున్నారు. వర్షాలు కురవడం ప్రారంభమైతే నాలా పనులకు ఆటంకం తలెత్త అవకాశముంది. ఈ నేపథ్యంలో నాలా పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.



షాపూర్‌నగర్ వద్ద నాలాలో మేటలు వేసిన వ్యర్థాలు



గణేష్‌నగర్ మీదుగా వెళ్లే నాలాలో పూడిక



కాకతీయనగర్ నాలా వద్ద సాగుతున్న కల్వర్ట్ పనులు